అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

పాఠ్యాంశం: మాతృభావన ప్రక్రియ: పద్యం ఇతివృత్తం : స్త్రీలపట్ల గౌరవం



# కవి : గడియారం వేంకట శేషశాస్త్రి

కాలం : 1894- 1980 (20 వ శతాబ్దం)

రచనలు : శ్రీ శివభారతం, మల్లికామారుతం, మురారి, పుష్పబాణ విలాసము

బిరుదులు : కవిసింహ, అవధాన పంచానన

ఇతరములు: ఈయన రచనలలో శ్రీ శివభారతం ముఖ్యమైనది పారతంత్ర్యాన్ని నిరసించి స్వాతంత్ర్య కాంక్షను అణువణువునా రగుల్కొల్పిన మహా కావ్యం ఇది.

అక్షరార్చన. కామ్

# అక్షరార్చన. కామ్ 10 వ తరగతి తెలుగు

**పాఠ్యాంశం : అమరావతి** **ప్రక్రియ: వ్యాసం** **ఇతివృత్తం : సాంస్కృతిక వైభవం**

## పాఠ్య పుస్తక రచయితల బృందం





ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతి నిర్మితమౌతోంది. చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నేపథ్యంగల అమరావతిని గురించి ఈనాటి ఆంధ్రులు తెలుసుకోవలసిన అవసరం ఉంది. మన రాజధాని నగరపు పూర్వవైభవాన్ని తెలియజేయడమే ఈ పాఠ్యాంశం యొక్క ముఖ్య ఉద్దేశం.

అక్షరార్చన. కామ్

## అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

**పాఠ్యాంశం : జానపదుని జాబు** **ప్రక్రియ : లేఖ** **ఇతివృత్తం: శ్రమ పట్ల గౌరవం**

# రచయిత: బోయి భీమన్న



**కాలం** : 1911- 2005 (20 శతాబ్దం)

**రచనలు** : పాలేరు, గుడిసెలు కాలిపోతున్నాయి, ఉశారులు, రాగవైశాఖి, పిర్లీ శతకం జానపదుని జాబులు, ధర్మం కోసం పోరాటం

**బిరుదులు** : కళాప్రపూర్ణ, పద్మశ్రీ, పద్మ భూషణ్

**ఇతరములు** : భీమన్నగారు తనదైన శైలిలో వివిధ సాహిత్య ప్రక్రియలలో బడుగు, బలహీనుల జీవితాల గురించి రచనలు చేపట్టిన చైతన్యశీలి. ఈయన వ్రాసిన "పాలేరు" రచన పేదలు, దళిత కుటుంబాలలో వెలుగులు నింపింది.

## అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

**పాఠ్యాంశం : వెన్నెల**　　**ప్రక్రియ : పద్యం**　　**ఇతివృత్తం : ప్రకృతి వర్ణన**



# కవి: ఎఱ్ఱన

కాలం : 14 వ శతాబ్దం

రచనలు : ఆంధ్ర మహాభారతంలోని అరణ్యపర్వ శేషము, నృసింహ పురాణము, రామాయణము, హరివంశము (వీటిలో రామాయణము అలభ్యం)

బిరుదులు : ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదాసుడు

ఇతరములు: ఎఱ్ఱన రచనలలో వర్ణనలు అధికంగా ఉంటాయి. ప్రబంధ లక్షణమైన అష్టాదశ వర్ణనలలో ఇంచుమించుగా అన్నీ వర్ణనలు నృసింహ పురాణంలో కనిపిస్తాయి.  ఇతని వర్ణనలు తరువాత కాలంలో వచ్చిన కవులకు మార్గదర్శకం అయినాయి.

అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

**పాఠ్యాంశం: ధన్యుడు**

ప్రక్రియ : కథ    ఇతివృత్తం : విలువలు



# రచయిత : పరవస్తు చిన్నయ సూరి

కాలం : 1809 - 1862 (19 వ శతాబ్దం)

రచనలు : అక్షర గుచ్ఛము, ఆంధ్ర కాదంబరి, పద్యాంధ్ర వ్యాకరణం, బాలవ్యాకరణం, నీతి చంద్రిక మొదలైనవి.

బిరుదులు : సూరి, సూరి అనగా పండితుడు అని అర్థము.

ఇతరములు : ఈయన తెలుగు, తమిళ, సంస్కృతం, ఆంగ్ల భాషలలో మంచి పండితుడు. ఈయన శైలి పాఠకుడిని ఆకట్టుకునేలా ప్రాచీన కావ్య భాషలో ఉంటుంది. ఈయన వ్రాసిన బాలవ్యాకరణం నేటికి ప్రామాణిక గ్రంథంగా ఉన్నది.

అక్షరార్చన.కామ్

# శతక కవులు

| | |
|---|---|
| ఏనుగు లక్ష్మణకవి - | క్రీ॥శ॥ 1720-1780 |
| తరిగొండ వెంగమాంబ- | 18 వ శతాబ్దం |
| వడ్డాది సుబ్బరాయ కవి - | 20 వ శతాబ్దం |
| మారన వెంకయ్య - | క్రీ॥శ॥ 1550-1600 |
| కంచర్ల గోపన్న- | 17 వ శతాబ్దం |
| ధూర్జటి - | 16 వ శతాబ్దం |
| బద్దెన- | 13 వ శతాబ్దం |


# అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

## పాఠ్యాంశం: మా ప్రయత్నం ప్రక్రియ : పీఠిక ఇతివృత్తం: స్త్రీ సాధికారిత

## రచయిత్రులు: ఓల్గా, వసంత, కల్పన








**ఓల్గా**

ప్రముఖ రచయిత్రి,
వీరి స్వేచ్ఛ నవల
ప్రసిద్ధి పొందింది. ఎన్నో అవార్డులు
అందుకున్నారు.

**వసంత కన్నభిరాన్**

వీరు మానవ హక్కులు
స్త్రీ సమానత్వం కోసం కృషిచేస్తున్నారు
ఇండియన్ నేషనల్ సోషల్ యాక్షన్
ఫోరంలో పనిచేస్తున్నారు.

**కల్పన కన్నభిరాన్**

వీరు సెంటర్ నేషనల్
డెవలప్‌మెంట్
(హైదరాబాద్)
సంచాలకులుగా
పనిచేస్తున్నారు.

# అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

**పాఠ్యాంశం : సముద్రలంఘనం**

**ప్రక్రియ : ప్రబంధ పద్యం   ఇతివృత్తం : వర్ణన**



## కవి : అయ్యలరాజు రామభద్రుడు

**కాలం** : 16 వ శతాబ్దం, కడపజిల్లా ఒంటిమిట్ట ప్రాంతం

**రచనలు** : సకల కథాసార సంగ్రహం,
రామాభ్యుదయం.

**బిరుదులు** : చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి,
ప్రతివాద మదగజ పంచానన

**ఇతరములు** : ఇతడు శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజ కవులలో ఒకరు. రామాభ్యుదయ కావ్యాన్ని అళియ రమరాయల మేనల్లుడైన గొబ్బూరి నరసరాజుకు అంకితం ఇచ్చాడు.

అక్షరార్చన.కామ్

# అక్షరార్చన.కామ్ 10వ తరగతి తెలుగు

పాఠ్యాంశం : మాణిక్య వీణ



ప్రక్రియ : వచన కవిత  ఇతివృత్తం : సామాజిక స్పృహ

## కవి: విద్వాన్ విశ్వం

కాలం : 21-10-1915 (20 శతాబ్దం)

రచనలు : ప్రేమించాను అనే నవల, ఒకనాడు,
పెన్నేటి పాట అనే కావ్యాలు.

బిరుదులు : కళాప్రపూర్ణ

ఇతరములు : ఇతని పూర్తిపేరు మీసరగండ విశ్వరూపాచారి
ఇతను సంస్కృతాంధ్ర, ఆంగ్ల భాషల్లో పండితుడు.
మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికలకు
సేవలు అందించిన వ్యక్తి . తన సాహిత్య సేవకు
డి.లిట్ పట్టా అందుకున్నారు.

## అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

**పాఠ్యాంశం: గోరంత దీపాలు** ప్రక్రియ : కథ ఇతివృత్తం : మానవ సంబంధాలు



# రచయిత : పులికంటి కృష్ణారెడ్డి

**కాలం** : 1931-2007 (20 శతాబ్దం)

**రచనలు** : గూడుకోసం గువ్వలు, నాలుగ్గాళ్ళ మండపం.

**బిరుదులు** : 2003 గోపిచంద్ అవార్డు, 2005 నేదురుమల్లి జనార్ధనరెడ్డి పురస్కారం.

**ఇతరులు** : మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఈయన జీవితం "పునర్జన్మ నాటకం"లో వృద్ధుని పాత్ర ధరించడంతో ప్రారంభమైనది.

అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

పాఠ్యాంశం: భిక్ష ప్రక్రియ : పద్యం ఇతివృత్తం : మానవ స్వభావం



# కవి : శ్రీనాధుడు

కాలం : 15 వ శతాబ్దం

రచనలు : శృంగార నైషధం, భీమఖండం, కాశీఖండం, హరవిలాసము, క్రీడాభిరామం, పల్నాటివీరచరిత్ర, శివరాత్రి మహాత్మ్యం.

బిరుదులు : కవి సార్వభౌముడు.

ఇతరములు : పెదకోమటి వేమారెడ్డి ఆస్థానకవి, విద్యాధికారి, ప్రౌఢ దేవరాయల ఆస్థానంలో గౌడ డిండి భట్టును ఓడించి కనకాభిషేకం పొందిన కవి.

# అక్షరార్చన.కామ్ 10 వ తరగతి తెలుగు

**పాఠ్యాంశం: చిత్రగ్రీవం**

**ప్రక్రియ : అనువాద కథ** **ఇతివృత్తం : శాస్త్రీయ పరిశీలన**



## రచయిత : ధనగోపాల్ ముఖర్జీ

కాలం : 1890 - 1936

రచనలు : కరి ది ఎలిఫెంట్, గోండ్ ది హంటర్, హరిశా ది జంగిల్ ల్యాడ్

ఇతరములు : ఈయన వ్రాసిన విలక్షణ పుస్తకం 'చిత్రగ్రీవం'. ఈ పుస్తకం 1928 'న్యూ బెరిమెడల్ ' ను గెలుచుకుంది.

ఈ బహుమతి గెలుచుకున్న ఒకే ఒక భారతీయ రచయిత ధన గోపాల్ ముఖర్జీ.

అక్షరార్చన. కామ్ 10 వ తరగతి తెలుగు

# ఉపవాచకం మన ఇతిహాసం: రామాయణం

## మహాకవి వాల్మీకి





ప్రపంచ సాహిత్యంలోనే ఆది కావ్యం రామాయణం. వాల్మీకి మహర్షి దీన్ని రచించి 'ఆదికవి' గా కీర్తి పొందాడు. రామాయణం, పౌలస్త్యవధ సీతాయాశ్చరితం మహత్, అనే మూడుపేర్లు దీనికున్నాయి. ఆరు కాండాల (విభాగం)తో, ఇరవై నాలుగు వేల శ్లోకాలతో, సంస్కృత భాషలో సాగిన రచన ఇది. తరువాతి కాలంలో ఎన్నో రామాయణాలు వచ్చాయి. మన దేశంలోనే కాదు ప్రపంచంలోని పలు దేశాల్లో ఈ రామాయణ కథ మనకు వినిపిస్తుంది. వారి వారి ప్రతిభననుసరించి వాల్మీకి కధకు జోడింపులు చేసిన కవులూ ఉన్నారు. అవే నిజం అన్నంతగా ప్రచారం పొందాయి కొన్ని సంఘటనలు. సమున్నత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముందు తరాలవారికి స్ఫూర్తికోసం చేసిన రచన ఇది.